www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 28 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

ప్రొద్దుటూరులో 'మల్లయుద్ధం'

రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి
వైసిపి

నంద్యాల వరదరాజులరెడ్డి
టిడిపి

షేక్ పూల నజీర్
కాంగ్రెస్

గురు-శిష్యుల బరిపై ఉత్కంఠ
ఫిరాయింపుల్లో ఢీ అంటే ఢీ
పోటాపోటీగా ప్రచారాలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రొద్దుటూరు బరిలో నువ్వానేనా అనే రీతిలో పోటీ నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికల బరిలో వైసిపి తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, టిడిపి తరుపున కురువృద్ధుడైన మాజీ ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి, కాంగ్రెస్ తరుపున షేక్ పూలనజీర్ నిలిచారు. వీరిద్దరు ఒకప్పటి గురుశిష్యులు కావడం ఎన్నిక ప్రత్యేకతను సంతరించుకుంది. వైసిపి అభ్యర్థి రాచమల్లు పార్టీ సంస్థాగత బలం, బలగంతోపాటు మహిళా ఓటర్లలో సానుకూలత ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యే గెలిచిన వరదరాజులరెడ్డిని ఢీకొనడం తలకు మించిన ప్రాణం చందంగా మారింది. వాలంటీర్లు, గృహసారధులు, వైసిపి కార్యకర్తల సహాయంతో సీనియర్ నాయకులైన ఎన్.వరదరాజులరెడ్డితో ముఖాముఖి తలపడుతున్న నేపథ్యం రాయలసీమలోనే ఆసక్తికరమైన పోటీని తలపిస్తోంది. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 2.20 లక్షలు ఓటర్లు ఉన్నారు. ప్రొద్దుటూరు అర్బన్, రాజుపాలెం మండలాలు ఉన్నాయి. ప్రొద్దుటూరులో పెద్దసంఖ్యలో అర్బన్ ఓటర్లు ఉన్నారు. రాజుపాలెం మండలం గత ఎన్నిక మినహా సహజంగా టిడిపి ఆధిక్యత కలిగిన ప్రాంతం కావడం, అర్బన్‌లో వైశ్య సామాజికవర్గంలో సానుకూలత ఉండడం టిడిపికి ఊరట కలిగిస్తోంది. మరోవైపు వైసిపి అభ్యర్థికి కొత్తపల్లి పంచాయతీలో తటస్థత, సోములవారిపల్లి, గోపవరం మండలాల్లో సానుకూలత లభించే అవకాశం కనిపిస్తోంది.

వైసిపి సర్కారు అమలు చేసిన సంక్షేమ పథకాల దన్నుతో ముందుకు సాగుతుండడంతో అసెంబ్లీ ఎన్నిక క్లిష్టమైన పోటీని తలపిస్తోంది.

సోషల్ ఇంజినీరింగ్‌పైనే దృష్టి

వైసిపి సోషల్ ఇంజినీరింగ్‌పై ఆధారపడి ఎన్నికల యుద్ధానికి శ్రీకారం చుట్టింది. వైసిపి అభ్యర్థి రాచమల్లు ఆయా సామాజికవర్గాల ఓటర్ల వారీ లెక్కల ఆధారం చేసుకుని గెలుస్తామనే ఆశలు పెంచుకున్నారు. వైసిపి సర్కారు అమలు 2లో

2లో

ప్రయివేట్ టీచర్ల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి
- డివైఎఫ్ఐ నాయకుల డిమాండ్

5లో

చుక్కనీరు లేని వాగులు, వంకలు

ఓటు హక్కును వినియోగించుకోవడం
మన బాధ్యత

- బైక్ ర్యాలీలో జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజాస్వామ్య దేశంలో విలువైన ఓటుహక్కును వినియోగించుకోవడం పౌరులుగా మన బాధ్యత అని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 'మన ఓటు, మన ధైర్యం, మన భవిత' అనే నినాదంతో కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన కల్పించే బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు విలువను చాటి చెప్పేందుకు, కొత్త ఓటర్లను ప్రోత్సహించడంతో పాటు ఓటింగ్ నమోదు ప్రక్రి యను మరింత సులభతరం చేయడమే కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియో గించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కును పొంది, బాధ్యతగా ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా అమూల్యమైన, విలువైన ఓటుహక్కును సద్వినియోగించుకుని.. ప్రజా స్వామ్య దేశంలో పటిష్టమైన నాయకులను ఎన్నుకోవాలని యువ ఓటర్లకు ఆయన సందేశం ఇచ్చారు. జిల్లాలో ప్రస్తుతం 16.39 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని వీరంతా ఓటును తమ హక్కుగా గుర్తించడంతో పాటు బాధ్యతగా భావించాలన్నారు. అర్హత ఉన్న వారంతా కచ్చితంగా అవగాహనతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా . పటిష్టమైన నాయకున్ని ఎన్నుకున్న వారవుతారన్నారు. గత శాసన సభా ఎన్నికలకు జిల్లాలో 70 శాతం పైగా వోటింగ్ శాతం నమోదు కావడం శుభపరిణామం అన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో వందశాతం ఓటింగ్ నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు.

నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

వ్యాపారులకే 'తెల్లబంగారం'

తూకంలో మోసం
నట్టేట ముంచుతున్న డిజిటల్ రిమోట్ కాటాదారులు
సరుకు తూకం చూపని వ్యాపారులు
పత్తి క్వింటా ధరలోనూ కోత
పట్టని అధికారులు
నిలువునా దగా పడుతున్న పత్తి రైతులు

ఆకు వచ్చి ముల్లుపై పడినా.. ముల్లు వచ్చి ఆకుపై పడినా చివరకు ఆకుకే నష్టం అన్న చందంగా మారింది రైతన్నల పరిస్థితి. ముఖ్యంగా పత్తి రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎంతో కష్టపడి పండి ంచిన పంటను అమ్ముకుని చేసిన అప్పలు తీర్చుకుందామనుకున్నరైతులు సరుకు విక్రయించే సమయంలో దగ్గా పడుతున్నారు. వారిని నట్టేట ముంచుతున్నారు. డిజిటల్ రిమోట్ కాటా దారులు. సరుకు తూకం కూడా రైతులకు చూపడం లేదు వ్యాపారు. మార్కెట్ ధర క్వింటా పత్తి రూ. 7,650 ఉంటే అందులోనూ రూ.650 తగ్గించి వ్యాపారులు కొనుగోలు చేయడమేగాక తేమ పేరుతో క్వింటాకు 2 నుంచి 5 కిలోల సరుకు బాగలేదని కోత విధిస్తున్నారు. దీంతో చేసేదేమీ లేక తప్పని సరి పరిస్థితుల్లో విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు వ్యాపారులు వాపోతున్నారు.

ప్రజాశక్తి-బి.కోడూరు

బద్వేల్ తాలుకా మొత్తం మీదా పూర్తిగా వ్యవసాయపై ఆధారపడిన ప్రాంతం బి. కోడూరు ఒకటి. అసలే కరువు కాటకాలతో అల్లాడుతున్న 2లో

ప్రొద్దుటూరులో..

(మొదటిపేజీ తరువాయి) చేసిన సంక్షేమ పథకాల దన్నుతో పేదప్రజల ఓట్లను నమ్ముకుని ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. తెలంగాణ తరహాలో రూరల్ ప్రాంతాల్లో పట్టు కలిగిన పార్టీ అధికారంలోకి వచ్చిన తీరు నమ్ముకున్నట్లు కనివస్తోంది. టిడిపి అభ్యర్థి ఎన్.వరదరాజులరెడ్డి అర్బన్ ఓటర్లు, కూటమి ఓటర్ల అండతో గెలుస్తామనే ధీమాతో ముందుకు సాగుతున్నారు. టిడిపి, జనసే, బిజెపితో కూటమి కట్టిన నేపథ్యంలో గణనీయమైన సంఖ్యలో ఉన్న మైనార్టీ ఓటర్లు గెలుపోటములను నిర్దేశించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఫిరాయింపుల్లో పోటాపోటీ!

వైసిపి అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మధ్య అసమ్మతి పతాకస్థాయికి చేరుకుంది. సార్వత్రిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఎమ్మెల్యేతో విబేధాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో జగన్ ఇడుపులపాయ నుంచి తలపెట్టిన బస్సుయాత్ర సందర్భంగా ప్రొద్దుటూరులో నిర్వహించిన బహిరంగ సభలో రాజుపాలెం ఎంపిపి ప్రభాకర్‌రెడ్డికి వైసిపి తీర్థం ఇప్పించడంలో ఎమ్మెల్యే సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు. ఇటీవలి టిడిపి అధ్యక్షులు చంద్రబాబు ప్రొద్దుటూరు పర్యటన సందర్భంగా టిడిపి అభ్యర్థి ఎన్. వరదరాజులరెడ్డి వైసిపి అసమ్మతిన నాయకులైన కొనిరెడ్డి శివచంద్రారెడ్డికి టిడిపి తీర్థం ఇప్పించారు. ఏదే మైనప్పటికీ వైసిపి, టిడిపి అభ్యర్థులు ఫిరాయింపుల అంశంలో ఢీ అంటే ఢీ అనే పరిస్థితి నెలకొంది.

మైనార్టీ ఓట్లే కీలకమా!

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మైనార్టీ ఓటర్లు గణనీయ సంఖ్యలో ఉన్నారు. మైనార్టీ ఓటర్లలో గణనీయమైన సంఖ్యలో ముస్లిములు, క్రిస్టియన్లు ఉన్నారు. వైసిపి మైనార్టీ ఓటర్లపై ఆశలు పెంచుకుంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన అభ్యర్థికి 2,300 ఓట్లు లభించడం తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మైనార్టీ ఓటర్ల మొగ్గు కాంగ్రెస్ వైపు కనిపిస్తున్న నేపథ్యం పోటీని క్లిష్టంగా మార్చింది. టిడిపి, బిజెపితో కూటమి కట్టిన నేపథ్యంలో మైనార్టీ ఓట్లు వైసిపి, కాంగ్రెస్ వైపు మళ్లే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. మైనార్టీ ఓట్లను కాంగ్రెస్ ఏమేరకు గండికొడుతుందనే అంశాన్ని బట్టి వైసిపి, టిడిపి అభ్యర్థుల గెలుపోటములు ఆధారపడి ఉంటాయని చెప్పవచ్చు.

వ్యాపారులకే..

(మొదటిపేజీ తరువాయి) రైతులు బోర్ల కింద అప్పు చేసి అంతో ఇంతో రబీ సీజన్‌లో మండల వ్యాప్తంగా సుమారు 350 హెక్టార్లలో పత్తిపంటను సాగు చేశారు. ఆరుగాలం కష్టపడి దక్కించుకున్న పత్తి రైతులు వ్యాపారులు, గ్రామ స్థాయి దళారుల చేతుల్లో దోపిడీకి గరవుతున్నారు. వేసవి సీజన్‌కు ముందుగా అంది వచ్చిన పత్తి పంటకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 7,650 ఉంది. వ్యాపారులు, దళారులు కుమ్మక్కై క్వింటాకు రూ. 650 తగ్గిస్తూ రూ. 7 వేలకు కొనుగోలు చేస్తూ రైతులను నష్టాల్లోకి నెడుతున్నారు. పైగా తూకంలో వ్యాపారులు తెచ్చుకున్న డిజిటల్ రిమోట్ కాటాలతో కొలతలను వారి ఇష్టం వచ్చినట్లు రిమోట్‌తో కంట్రోల్ చేస్తూ తుకాన్ని తగ్గించి రైతులకు చూపుతున్నారు. పత్తిలో తేమ శాతం ఉందని, సరుకు బాగోలేదని సాకు చూపి క్వింటాకు 2 నుంచి 5 కిలోల వరకు తూకం తగ్గించి, ధరలో కూడా కోత విధిస్తున్నారు. ఇందుకు గ్రామస్థాయి దళారులు పూర్తి స్థాయిలో వ్యాపారులకు సహకరిస్తున్నారు. ఇటీవల శ్రీరామనమి పండుగ రోజు పంటలపై రుసుం పాట వసూళ్లతోపాటు ప్రత్యేక రిమోట్ కాటాపై రుసుం పాట పాడి వాటినే వినియోగించాలని రైతులను మభ్యపెట్టి మోసం చేశారు. ఈ విషయంపై రైతులు ఎవరిని అడగాలో తెలియక బోరుమంటున్నారు. మండలస్థాయి వ్యవసాయాధికారులను అడుగుతామంటే డిజిటల్ రిమోట్ కాటాలు తమ పరిధిలో లేవని జిల్లా స్థాయి తూనికల అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని సూత్రప్రాయంగా సలహాలిస్తున్నారు. ఇలా రైతులు విత్తం నాటినప్పటి నుంచి సరుకును అముకునే వరకు దగ్గా పడుతూనే ఉన్నారు. జిల్లా వ్యవసాయాధికారులు , తూనికల అధికారులు స్పదించి తూకాల్లో మోసాన్ని అరికట్టి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

5 నుంచి 7 కిలోలు కోత విధిస్తున్నారు

ఆరుగాలం కష్టపడి పండించుకున్న మూడేకరాల్లో రబీ సీజన్‌లో సాగు చేశాను. అప్పుచేసి పండించుకున్న పంటను నష్టాలకు విక్రయించాల్సి వస్తుంది. వ్యాపారులు, దళారులు డిజిటల్ కాటాతో సరైన తూకం చూపకుండా మోసం చేస్తున్నారు. సుమారు 5 నుంచి 7 కిలోల వరకు తరుగు తీసేస్తున్నారు. డివిజల్ కాటా తూకం విధానంలో జరుగుతున్న మోసాలకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

-ఓబుల్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మున్నెల్లి గ్రామం, బి.కోడూరు.

ప్రయివేట్ టీచర్ల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రయివేట్ టీచర్ల సమస్యలను చేర్చి వారికి భరోసా కల్పించేలా చూడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, శివకుమార్ తెలిపారు. శనివారం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలో, జిల్లాలో లక్షలాది మంది నిరుద్యోగులు ప్రయివేట్, కార్పొరేటు విద్యా సంస్థలలో టీచర్లుగా పని చేస్తున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం డిఎస్‌సి పేరుతో ఐదేళ్లుగా ఊరించి ఉసూరుమనిపించిందన్నారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకు నిరుద్యోగ ప్రయివేటు టీచర్ల ఓట్లు కూడా లక్షలాది, వేలాదిలో ఓట్లు ఉన్నాయని అన్నారు. చదువులు చెప్పడమే కాదు ప్రభావితం చేసే శక్తి కూడా ప్రయివేటు టీచర్లకు ఉందని చెప్పారు. చాలీ చాలని జీతాలతో కుటుంబ పోషణను సాగిస్తు న్నారని చెప్పారు. అటువంటి వారికి కనీస వేతన చట్టం అమలు చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్టు ఉద్యోగాల నుంచి చిన్న,చిన్న కారణాల సాకుగా చూపి తీసివేస్తున్నారని విమర్శించారు. అటువంటి వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇలా జరుగకుండా ఉద్యోగ భద్రత చట్టం తేవాలన్నారు. ప్రభుత్వం ప్రయివేట్ విద్యా సంస్థలలో పని చేసి వారికి ఆటో, లాయర్లు ,నాయి బ్రహ్మణులకు ఇతర వృత్తులకు ఇచ్చే సంవత్సరానికి రూ.10వేలు వీరికి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే ఎంప్లాయిస్ హెల్త్ స్కీం లాగా ప్రయివేట్ టీచర్లకు, వారి కుటుంబంలో ప్రమాదాలు జరిగితే బీమా వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రత్యేక గృహ, ఇతర వ్యక్తిగత రుణ సౌకర్యం ఇవ్వాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ప్రయివేట్ టీచర్ల సమస్యలను గుర్తించాలని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని, వారి సమస్యలు, హక్కులు తమ మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎన్నికలలో తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో నగర అధ్యక్షులు షేక్.షాకీర్ పాల్గొన్నారు.

బలిజల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగుదేశం పార్టీకి అనాదిగా కాపు, బలిజలు అండగా ఉంటూ వస్తున్నారని, జిల్లాలో కూడా బలిజలు పార్టీకి అన్ని విధాల సహకరిస్తున్నారని, అటువంటి బలిజల సంక్షేమానికి తాము కట్టుబడి ఉంటామని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరి ప్రసాద్ అధ్యక్షతన హరి టవర్స్‌లో కడప నియోజకవర్గ బలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బలిజల రాజకీయ ప్రాధాన్యతకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారని తెలిపారు. బలిజల కోసం కడపలో కాపు భవన్ ను పాత రిమ్స్ ఆవరణలో నిర్మిస్తామన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బి. హరి ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 25న రాజంపేటకు వచ్చిన టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఇవ్వాల్సిన రిజర్వేషన్ రాజకీయ ప్రాధాన్యత గురించి వివరించామన్నారు. స్పందిస్తూ సహేతుకమైన డిమాండ్లను అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవి విజయం కోసం ఆదివారం నుంచి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో బలిజ నేతలు బి. శ్రీనివాసులు, గోపిశెట్టి నాగరాజు, మురికినాటి సునీత, బండి బాబు, మునెయ్య, బి. సత్యనారాయణ, తుంగ రమణయ్య, చెన్నం శెట్టి మురళి, కొమ్మినేని వెంకట సుబ్బయ్య, వేణుగోపాల్, గౌతమ్, బాలకృష్ణ, దండు శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు

- కడప అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్

ప్రజాశక్తి - కడప

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అఫ్జల్‌ఖాన్

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని కడప అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మే 13న నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి అంజాద్‌బాషా తనకు పోటీకి సరితూగే వ్యక్తి కాదని, టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి సరి పోటీ అని చెప్పారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే అంజాద్‌బాషా తనపై తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి షర్మిలా, అసెంబ్లీ అభ్యర్థిగా తాను గెలిచి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదాతో పాటు విభజనలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ అఫ్జల్ ఖాన్ ఎన్నికల బరిలో దిగితే, అంజద్‌బాషా ఓడిపోవడం ఖాయమని భావించే వైసిపి నాయకులు ఆసత్య ఆరోపణలు చేశారన్నారు. సూరత్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని, బిజెపి కుట్ర రాజకీయాలతో గెలుపును అడ్డుకుంటుందని చెప్పారు. ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ ఖాన్, గౌస్ పీర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సుందర నగరంగా తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి - కడప

ప్రచారం నిర్వహిస్తున్న అంజాద్‌బాషా

రెండు పర్యాయాలు తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు, ఆదరించారు, మూడవసారి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని కడప వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. బి. అంజాద్‌బాషా ప్రజలను, మహిళలను కోరారు. శనివారం ఉదయం కడప నగరం 27వ డివిజన్ కార్పొరేటర్ జహీర్ ఆధ్వర్యంలో గౌస్ నగర్ మాసాపేట ప్రాంతాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సాయంత్రం 28వ డివిజన్ కార్పొరేటర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో శారదా నిలయం స్కూలు, మండి బజార్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంజాద్ బాషా ఇంటింటికి వెళ్లి వైసిపి అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు షఫీ, జహీర్, ఆరిఫుల్లా, లక్ష్మీనారాయణ, జయచంద్ర రెడ్డి, షఫీ ఉల్లా, సునీల్, వైసీపీ మహిళా నాయకులు, 27, 28 డివిజన్ల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు ఏపీ సెట్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీసెట్)-2024 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వైవీయూ ఆచార్యులు, ఏపీసెట్ ప్రాంతీయ సమన్వయకర్త ఆచార్య పి.ఎస్.షావల్లీఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులకు, పిహెచ్‌డి కోర్సుల్లో అడ్మిషన్లకు అర్హతను నిర్ణయించే ఏపీసెట్‌ను ఆదివారం నగరంలోని 8 కేంద్రాల్లో నిర్వహిసున్నామన్నామని తెలిపారు. ఈ పరీక్షకు 2,500 అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్ష పర్యవేక్షణకు ప్రతి కేంద్రానికి విశ్వవిద్యాలయం నుంచి అబ్జర్వర్లను నియమించామని పేర్కొన్నారు. ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు ఉంటు ందన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభ సమయాని కంటే గంట ముందే కేంద్రాలకు హాజరు కావాలని తెలిపారు. నిర్ణీత సమయం కంటే నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేదిలేదని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు, ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని తెలిపారు.

సమస్యలుంటే డిఎల్ఎస్ఎ దృష్టికి తీసుకురావాలి

ప్రజాశక్తి - కడప

ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధకార సంస్థ దృష్టికి తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. శనివారం కడప నగరం జిల్లా పరిషత్ వద్ద ఉన్న ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహాన్ని జడ్జి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలు, అభాగ్యులు, బిక్షాటన చేసే మహిళలు, పురుషుల కోసం, రోడ్డు పక్కన బస్టాండు రైల్వే స్టేషన్ బహిరంగ ప్రదేశాలలో నివసిస్తున్న వారికి ప్రభుత్వం ఉచిత నిరాశ్రయుల వసతి గృహాలు ఏర్పాటు చేసిందని అన్నారు. ఉచిత న్యాయ సహాయం న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థను వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో షెల్టర్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-కడప అర్బన్

కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా గురుకుల విద్యాపీఠ్, డిస్ట్రిక్ట్ కోర్ట్, ఎర్రముక్కపల్లి జంక్షన్, పాత బస్టాండ్ జంక్షన్, ఎస్‌బిఐ కాలనీలలో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. గురుకుల విద్యాపీఠ్ స్ట్రోమ్ వాటర్ వర్క్స్ పనులను పరిశీలించి డ్రైన్, రోడ్డు మధ్య గ్యాప్స్ ఫిల్ చేసే విధంగా చర్యలను చేపట్టాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ సమీపంలోని పనులను వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. వారం రోజులలో పోలింగ్ స్టేషన్ వద్ద పనులను పూర్తి చేయని వారిపై చట్ట పరమైన చర్యలను తీసుకోవాల్సిందిగా ఇంజినీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. వీలైనంత వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

ప్రజాశక్తి - కడప

విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యధావధిగాగా పనిచేస్తాయని, ప్రజలు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్.రమణ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మిట్టబిడికి మారెమ్మ ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలపరిధిలోని మాచిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ సమీపంలో కుడి కాలువ గట్టుమీద వెలసిన మారెమ్మ తల్లి కాళికాదేవిల ఆలయంలో హుండి పగలగొట్టి నగదును గుర్తు తెలియని దుండగులు అపహరించినట్లు గ్రామస్తులు తెలిపారు. హుండీలో సుమారు నాలుగు నుంచి ఐదు వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఆలయ తాళాలు పగలగొట్టి హుండిని సమీపంలోని మామిడి తోటలోకి తీసుకువెళ్లి పగలగొట్టి నగదును దోచుకెళ్లినట్లు తెలిపారు.

ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని నూలివీడు పరిదిలో శనివారం పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ.4600నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నేడు లక్ష్మీనరసింహస్వామి దేవరెద్దు వేలుపు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని కుషావతీ నది తీరాన వెలసిన పెద్దమండ్యం పంచాయతీ మిట్ట మాలపల్లిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవ రెద్దు వేలుపు ఆదివారం జరుగుతుందని దేవ రెద్దు గ్రామస్తులు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం దేవ రెద్దును మేళ తాలతో అతి వైభవంగా జరుగుతుందని తెలి పారు. రాత్రి రెండు దేవరెద్దు నాణ్యాలు, రెండు చేలగోళ్ళు నాణ్యాలు, బాణాసంచాలతో అతి వైభవంగా వేలుపు జరుగుతుందని తెలిపారు.

ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులుగా చెన్నకేశవ మాదిగ

ప్రజాశక్తి-రామాపురం

ఎంఆర్‌పిఎస్ అన్న మయ్య జిల్లా నూతన జిల్లా అధ్యక్షులుగా మం డలంలోని సుద్ధమల్ల పం చాయతీ మం గళపల్లి దళితవాడకు చెందిన ఎద్దులపల్లి చెన్నకేశవ మాదిగను ఏకగ్రీవంగా ఎన్ను కయ్యారు. ఈ ఎన్నిక అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఇటీవల జరిగిన ఎపి ఎంఆ ర్‌పిఎస్ నూతన జిల్లా అధ్యక్షుని ఎన్నిక లయగార్డేన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు హాజరయ్యారు. రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ పెద్దపల్లి శేఖర్, సీనియర్ నాయకులు ఆంజనేయులు ఉన్నారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా ఎపి ఎంఆ ర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులుగా ఎద్దు లపల్లి చెన్నకేశవ మాదిగ, ఉప అధ్యక్షులుగా పీలేరు నుంచి ఏలూరు గురునాథంలను ఎన్ను కున్నారు. కార్యక్రమంలో ఎపి ఎంఆర్‌పిఎస్ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని పెండ్లిమర్రి పంచాయతీలోని చెన్నారెడ్డిపల్లె గ్రామంలో ప్రశాంతమైన వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలని ఎస్ఐ నాగమురళి తెలిపారు. శుక్రవారం మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామంలో శాంతిభద్రతలపై గ్రామ ప్రజలతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలింగ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ప్రజలు అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగిం చుకోవాలని ఆయన తెలిపారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలకడ

మండలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కలకడ జడ్‌పి కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో ఎక్కడే గానీ తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు తెలిపారు. పంచాయతీలలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండలంలో రైతులకు కావలసిన విద్యుత్‌ను సకాలంలో అందించి వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీలలో విద్యుత్తు అధికారులు ప్రజలకు సహకరించి నీటి సమస్యలు లేకుండా విద్యుత్ సరఫరా చేయవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఎంపిపి శ్రీదేవి పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు వేసవి సెలవులు ఉండటం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఈతకు వెళ్లే పిల్లలు తగు జాగ్రత్తలు వహించి ప్రమాదాలకు లోను కాకుండా వ్యవహరించవలసిన బాధ్యత కార్యదర్శిపై ఉందని అన్నారు. నడిమిచర్ల, కొత్తపల్లి గ్రామాలలో నీటి సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటం వల్ల ప్రజలు వడదెబ్బకు లోనయ్యే ప్రమాదం ఉందని దీనికి తగిన సలహాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సిబ్బందికి తెలపాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి

ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ఒఆర్ఎస్ పాకెట్లను సరఫరా చేయాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. కదిరాయి చెరువు పంచాయతీ వడ్డేపల్లిలో నీటి సమస్యలు ఉన్నట్లు తెలిసిందని, వాటి పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుంటామని చెప్పారు. మండలంలో ఏ పంచాయతీలో నైనా నూతనంగా బోర్లు వేయాలంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. స్కీం బోర్డులో గ్రామీణ ప్రాంతాల్లో నీరు రాకపోతే వారికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల అభివృద్ధి పనుల గురించి వివరించడం జరగలేదని ఇందుకు కారణం ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనలకు కట్టుబడి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఎంపిడిఒ తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎపిఒ చెన్నకేశవులు, ఎపిఎం రమేష్, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలు పాల్గొన్నట్లు తెలిపారు.

టిబి టీకాను తప్పక వేయించుకోండి

వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కలకడ

క్షయవ్యాధి వ్యాక్సిన్‌ను 50 సంవత్సరాలు పైబడిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎన్‌వి. కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం.వి.కిషోర్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు సిహెచ్ఒ ఏప్రిల్ మాసం చివరి నెలసరి ప్రగతి కొరకు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 50 సంవత్సరాలు పైబడిన వారికి క్షయ వ్యాధికి సంబంధించిన టీకాలు దేశంలోనే మొట్టమొదట మన రాష్ట్రంలో వేస్తు న్నారని 50 సంవత్సరాలు పైబడిన వారందరూ ఈ వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సచి వాలయం వారీగా ఆశ కార్యకర్తలు, సిహెచ్ఒ, ఆరోగ్య కార్య కర్తలు అందరినీ మోటివేషన్ చేయాలని వారందరికీ టీకాలు అందించాలని వైద్యాధికారి ఆదేశించారు. అసం క్రమణ వ్యాధులు ఉన్న వారికి ఈ టీకాలు ఎక్కువ అందిం చాలని అన్నారు. వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు తలకు పాగా, చేతి గొడుగు తీసుకెళ్లాలని, ఒఆర్ఎస్ వాటిని విరివిగా పంచాలని సిహె చ్ఒను ఆదేశించారు. టిబి ముక్తి భారత్ పంచాయతీగా ప్రతి సచివాలయాన్ని తీర్చిదిద్దాలని అయితే సచివాలయంలో 100 నుంచి 150 టెస్టులు(గల్ల పరీక్షలు) చేయాలని వైద్యాధికారి ఆదేశించారు. టిబి ముక్తి పంచా యితీ, టిబి వ్యాక్సినేషన్ల పైన వైద్యాధికారి పి.జవహర్‌బాబు అందరికీ వారం వారం జూమ్ కాన్ఫరెన్స్ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఎంఎి హెచ్ఇఒ జి.జయ రామయ్య, హెల్త్ సూపర్వైజర్ యం. వెంక టేశ్వరరావు, బి.రెడ్డమ్మ, షీరఫ్, బాషా, ఆరోగ్య కార్యకర్తలు వాణి శివప్ర సాద్, బాబు, ఎస్‌వి రమణమ్మ వరలక్ష్మి, భాగ్యమ్మ లక్ష్మి. లక్ష్మీదేవి, సిహెచ్ఒలు రాజేష్, సులోచన, ఎస్. లావణ్య, బి.అశ్విని, కనకమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

ప్రజాశక్తి-రామాపురం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, కూటమి అభ్యర్థులను గెలిపించుకొని వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుదామని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి, రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో వైసిపి అరాచక పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజల చాలా ఇబ్బందులు పడ్డారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలని చెప్పి రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా మరచి పోయారని అన్నారు. కేవలం టిడిపి కార్యకర్తలను టార్గెట్‌గా అధికార జులంతో ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేక, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక వలసబాట పడుతున్నారని అన్నారు. రాయచోటి నియోజకవర్గంలో శ్రీకాంత్‌రెడ్డి తన సొంత మండలం రామాపురం ప్రజలు ఆయనకు నాలుగు సార్లు బ్రహ్మరథం పట్టి అధికారమిస్తే ఆయన అనుచరులకు తప్ప మిగతా వారికి ఆయన చేసింది ఏమీ లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే అవినీతి లేని పాలన అందుతుందని అన్నారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి, రామాపురం మాజీ జడ్‌పిటిసి నాగ సుబ్బారెడ్డి, ఆనంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అర్చన, మదన్ మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురు వైసిపి నుంచి టిడిపిలో చేరిక

రామాపురం మండలం హసనాపురం పంచాయతీ గొల్లపల్లికి చెందిన పప్పిరెడ్డి సహదేవరెడ్డి, సుబ్బారెడ్డి, నల్లగుట్టపల్లి బిసి కాలనీ చెందిన నాగేశ్వరావు, మరి కొందరు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు.

టిడిపిలో చేరిన వారితో గడికోట, మండిపల్లి

మోడల్ కోడ్‌ను అమలు చేయాలి

ప్రజాశక్తి-కలకడ

మోడల్ కోడ్‌ను అమలు చేయాలని ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రమైన కలకడ ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయితీలో మోడల్ కోడ్‌ను అమలు చేసి ఎలాంటి రాజకీయ నాయకులు ఒత్తిడులకు గురి కాకూడదని సూచించారు. గ్రామ పంచాయతీలలో ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ నాయకుల గోడపత్రికలు, జెండాలు, బహిరంగ ప్రదేశాల్లో లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీ పరిధిలో నీటి సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శీతల పానీయాలను నిషేధించాలి

ప్రజాశక్తి-గాలివీడు

వేసవిలోఎండ తీవ్రత అధికంగా ఉందని ప్రజలు విషంతో నిండిన శీతల పానీయాలకు దూరంగా ఉండి మజ్జిగ, కొబ్బరినీరు, పండ్ల రసాలను తీసుకోవాలని జెవివి మండల అధ్యక్షులు కాణాల శివారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారని వాటిని తాగడం వల్ల శరీర విషతుల్యమవుతుందని, అనారోగ్యానికి గురవుతుందని అన్నారు. ప్రజల జీవన విధా నాన్ని మట్టి కుండలో నీరు తీసుకోవడం ద్వారా తృప్తిని స్తుందని, మజ్జిగ, కొబ్బరి నీరు, తాటిముంజలు, కర్బూజా, దోస, కమలా పండ్లు, ద్రాక్ష, దానిమ్మ, సపోటా పండ్ల రసాలను తీసు కోవాలని సూచించారు. నిమ్మరసం తీసుకోవడం కూడా ఎంతో ఆరోగ్య కరమైన ఆయన పేర్కొన్నారు ప్రపంచంలో మేథోశక్తి పెరుగుతున్నది కానీ ప్రజల్లో చైతన్యం రావడంలేదని అన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

ప్రజాశక్తి - రామసముద్రం

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని రాజంపేట ఎంపీ అభ్యర్థి షేక్‌బషీర్ , మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని చెంబకూరు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తమపై ఎంతో నమ్మకంతో తమకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా అవకాశం కల్పించారని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయమని అన్నారు. అనంతరం పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను దాదాపు పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎటువంటి పదవి లేకుండా ఫౌండేషన్ స్థాపించి ప్రజలకు సేవ చేశానని అన్నారు. గుడి, బడులకు తన వంతు సహాయ సహకారాలు అందించానని తెలిపారు. గత పాలకులు మదనపల్లి అభివృద్ధిని విస్మరించారని అన్నారు. తనను శాసనసభ్యులుగా గెలిపించి మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రెడ్డి సాహెబ్, కొండూరు శ్రీనాథ్ రెడ్డి, సింగం రామకృష్ణా రెడ్డి, శ్రీదేవి , నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు సిగ్గుచేటు : 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి మగతనాన్ని గురించి మాట్లాడడం హేయంగా ఉందని, ఎవరి మగతనం ఎంతో మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి ప్రచార రథం కాలిపోయిన సంఘటనపై వాస్తవాలు తెలుసుకోకుండా వైసిపి నేతలపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రచార రథం దగ్ధంపై తనకు గానీ, తన పార్టీ నేతలకు గానీ ఏలాంటి సంబంధం లేదన్నారు. ఈ సంఘటనపై పోలీసు యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి నిగ్గు తేల్చాలని, ప్రమాద సమయంలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న డ్రైవర్‌ను విచారిస్తే నిజాలు నిగ్గు తేలుతాయన్నారు. వైసిపి హింసాయుత రాజకీయాలను ప్రోత్సహించదని, పీలేరు నియోజకవర్గంలో అటువంటి సంస్కృతి ఎవరికి ఉన్నదో ప్రజలకు బాగా తెలుసన్నారు. 2019 ఎన్నికల్లో వైసిపి ప్రచార వాహనాన్ని రాకుండా అడ్డుకున్నది టిడిపి వాళ్లు కాదా అని ప్రశ్నించారు. విఠలంలో టిడిపి ప్రచార రథం కాలిపోయిన సంఘటన గురించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అయిన తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ కలీం, మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, సింగల్ విండో అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, ఉప సర్పంచ్ కేశవరెడ్డి, సీనియర్ నాయకులు చింతల ఆనంద రెడ్డి, నాయకలు ఆనంద, రాయుడు, మధనమోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

హోరాహోరీగా ప్రచారాలు

మాట్లాడుతున్న సూర్యప్రకాష్ నాయుడు

వైసిపిది పిరికిపంద చర్య

ప్రజాశక్తి-కలకడ

వైసిపిది పిరికిపంద చర్యని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం ఉదయం వాల్మీకిపురం మండలం విఠలం సమీపంలో టిడిపి ప్రచార రథాన్ని అగ్నికి ఆహుతి చేయడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి సార్వత్రిక ఎన్నికలలో గెలవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. వైసిపి గత ఐదు సంవత్సరాల కాలంలో అరాచకాలు, దౌర్జన్యాలు ఎక్కువ అవుతున్నాయని వీటిని అణచి వేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలనకు త్వరలో ప్రజల చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పిరికిపంద చర్యలతో అధికారాన్ని చేపట్టాలనే ఉద్దేశంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడం బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బరకం శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపిటిసిలు ఆవులప్పగారి శ్రీనివాసులునాయుడు, ఈశ్వరయ్య , నాయ కులు రెడ్డప్ప, శ్రీనివాసులు నాయక్, ఇర్ఫాన్ అహ్మద్ ,నౌషద్ అలీ ,ఖాజా హుస్సేన్, మండలములోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి మేనిఫెస్టో ప్రజల జీవితాలకు భరోసా

బి.కొత్తకోట : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజల జీవి తాలకు భరోసా లభిస్తుందని వైసిపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్‌అహ్మద్ పేర్కొన్నారు. శనివారం బెంగళూరు రోడ్డులోని తన ఫామ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రజ లకు ఏమి అవసరమో అదే మేనిఫెస్టోలో పొందు పరిచారని అన్నారు. గతంలో అమలు చేసిన సంక్షేమ పథ కాల కు మెరు గులు దిద్దారని కొనియాడారు. అమలు కానీ హామీ లు ఇచ్చి ప్రజలను మోసం చేయకూడదనే ఉద్దేశ్యంతో చేసే టువ ంటి హామీలనే మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పొందు పరిచారని కొనియాడారు.తప్పుడు హామీలు ఇచ్చి నెరవేర్చలేక ఇబ్బంది పడకూడదని, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ఆర్థిక వ్యవస్థను బట్టి ఎవరికి మంచి చేకూర్చాలో వారికి చేసే విధంగా మేనిఫెస్టో రూపొందించిన ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

కూటమి గెలుపుతోనే అభివృద్ధి

- టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం కోడూరు మండలంలోని సురపు రాజుపల్లి, ఎగువపల్లి, ఎస్‌టి కాలనీ , అబ్బిరాజుగారి పల్లి, పొట్టిరాజుగారిపల్లి, విపిఆర్ కండ్రిక తదితర గ్రామాలలో జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రైల్వే కోడూరులో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కూటమి అభ్యర్థి జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్ కు ఒక్క అవకాశం ఇచ్చినట్లయితే రైల్వే కోడూరు అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సురపరాజు సుబ్బరాజు, డి.కృష్ణంరాజు, కట్టా గుండయ్య నాయుడు, వెంకటేశ్వరరాజు, మాజీ సర్పంచ్ రామరాజు, చెంగల్ రాజు, కొమ్మ శివ, మణి మహిళా నాయకులు ఉమా, పుష్పలత, సుప్రజ,సర్పంచ్ సంయుక్త,అనిత దీప్తి పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

ఓట్లు అభ్యర్థిస్తున్న వైసిపి నాయకులు

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం : నిస్సార్

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రాష్ట్రంలో సంక్షేమ పాలన సిఎం జగన్‌తోనే సాధ్యమని మదనపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన నిమ్మనపల్లిలో వైసిపి మండల కన్వీనర్ సదాశివరెడ్డి, కె.సుజాత శ్రీనివాసులు, సీనియర్ నాయకులు సాయి ప్రసాద్ రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి(దొర) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నిస్సాం అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయితిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్ రెడ్డిస్థానిక నాయ కులతో కలిసి పాల్గొన్నారు. నిమ్మనపల్లె పంచాయతీలోని పెద్దమాదిగపల్లి, నిమ్మనపల్లె, గంగాపురంపల్లె, అడు సుపల్లెలో, నాగులయ్యగారి పల్లెలో ఇంటింటి ప్రచారం చేప ట్టారు. మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్‌కు, రాజం పేట ఎంపీ అభ్యర్థి పివి మిథున్ గెలిపించాలని కోరారు. నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో నిమ్మనపల్లె, చౌకిల్ల వారిపల్లె, వెంకోజిగారి పల్లెకు చెందిన యువకులు వైసిపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కష్ట సుఖాలను స్వయంగా చూసిన వ్యక్తి సిఎం జగ న్మోహన్ మోహన్‌రెడ్డి అని, ప్రజా సంకల్ప పాదయాత్రలో జనం పడు తున్న బాధలను నిశితంగా పరిశీలించి ప్రభుత్వం అధి కారంలోకి రాగానే వారి జీవితాలు బాగుపడటానికి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను తీసుకువచ్చారని తెలి పారు. దేశ చరిత్రలోనే గ్రామ స్వరాజ్యాన్ని నిర్మిం చటా నికై పునా దులు వేశారని కొనియాడారు. గ్రామ స్థాయిలో సచి వాలయ వ్యవస్థను, వాలంటీర్ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అంది స్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల జగనన్న పరిపాలనలో మహిళలకు, విద్యార్థులకు, రైతులకు, ఉద్యోగులకు, చిరు వ్యాపారులకు, పింఛన్ దారులకు సంక్షేమ పథకాలను అందిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. విద్యా, వైద్య, గ్రామీణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను కల్పిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సదాశివరెడ్డి, ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యు లు మహమ్మద్‌రఫీ, సచివాలయాల మండల కన్వీనర్ రామ మోహన్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాయ కులు విజయ్ కుమార్‌రెడ్డి, రెడ్డిభాస్కర, ఆర్‌ఐ రమణారెడ్డి, మస్తాన్, నరేంద్రరెడ్డి, సర్పంచ్‌లు మహదేవరెడ్డి, సుబ్ర మణ్యం, ఉషారాణి, చంద్రాయుడు, మాజీ సర్పంచ్ రుకి యానా బేగం, ఎర్రయ్య, మహమ్మద్ ఖాసిం, గడ్డం నరసిం హారెడ్డి, ఈశ్వర, రామారావు, హోటల్ రఫీ పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన యువతతో నిస్సార్ అహ్మద్

వైసిపిలో చేరిన యువత

నిమ్మనపల్లి : మండల కేంద్రమైన నిమ్మనపల్లిలో వైసిపి పార్టీ శ్రేణులు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మదనపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపిలోకి సుమారు 20 మంది పెద్దమాదిగపల్లెకు చెందిన సోము, శోభన్, నారాయ ణస్వామి, పిల్ల వెంకటరమణ, నరసింహులు, మంజునాథ్, బాబు, రామయ్య, సురేంద్ర, నరేష్, శ్రీనివాసులు, చౌకిల్ల వారిపల్లెకు చెందిన రామమూర్తి, రెడ్డి ప్రసాద్, దేవా, వెంకోజిగారిపల్లె అశోక్, నిమ్మనపల్లెకు చెందిన మల్లికార్జున రెడ్డి, హమీద్, హజ్జద్, హుస్సేన్ యువకులు పార్టీ కండువా కప్పుకున్నారు. యువకులందరూ నిస్సార్‌అహ్మద్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజలకు అందిస్తున్న పరిపాలనే తమకు ఆదర్శ మని అన్నారు. వైసిపి పరిపాలనలో కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీ అనే భేదాభిప్రాయాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. సుమారు 32 లక్షల జగనన్న పక్కా గృహాలను సొంత ఇల్లు లేని నిరుపేదలకు అందించి వారి సొంత ఇంటి కలను నెరవేర్చారని తెలిపారు. విద్య ఒక్కటే భవిష్యత్తు ఆస్తి అని గ్రహించి విద్యారంగంలో సమూల మార్పులు చేపట్టారని వివరించారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి, విదేశీ విద్య వంటి వాటిని అందిస్తూ బంగారు భవిష్యత్తుకు అడుగులు వేస్తున్నారని తెలిపారు. తామందరం జగనన్న పరిపాలనకు ఆకర్షితులై వైఎస్ఆర్సిపి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సదాశివరెడ్డి, ఎంపిపి నరసింహులు, మండల కో-ఆప్షన్ సభ్యులు మహ మ్మద్‌రఫీ, హేమంత్ కుమార్, జాఫర్, ముస్తాక్, దావూద్, శబరీష్, చరణ్, భగవాన్, అష్రఫ్ పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఆశీర్వదించండి

తంబళ్లపల్లి : నియోజక వర్గ అభివృద్ధి కోసం వైసిపిని మరోక సారి ఆశీర్వదించాలని పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సతీమణి కవితమ్మ కోరారు. శనివారం ఆమె గోపిదిన్నె పంచాయతీలో సర్పంచ్‌ల సంఘం సుధాకర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రచారం సాగింది. ప్రతి ఇంటింటికి వెళ్లి కరప త్రాలు పంచుతూ వైసిపిని గెలిపించాలని కోరారు. పేదల ఆర్థిక అభివృద్ధి కోసం, సంక్షేమ పాలన సాగా లంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌ను ఎన్నుకోవాలని అన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గోపి దిన్నె మాజీ సర్పంచ్ సుధాకర్ టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. కవితమ్మ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్ర మంలో బెంగళూరు మల్లికార్జున్‌రెడ్డి, రవి శంకర్ రెడ్డి, మం డల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, సింగల్ విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు జమాల్ బాషా, నాయకులు నారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

జగన్ ప్రజలకు చేసింది శూన్యం

వీరబల్లి : వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని టిడిపి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్ర హ్మణ్యం తమ్ముడు ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. శని వారం మండలంలోని గుర్రప్పగారిపల్లి పంచాయతీ, తొగటపల్లి, దళితవాడ, వడ్డేపల్లి, గుర్రప్పగారిపల్లి, మాదిరెడ్డిగారిపల్లి, నగిరి, సంధిగారిపల్లి, చమ్మర్తివారిపల్లి, దూల దళితవాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్థానికులు సమస్యలను ప్రసాద్‌బాబుకు విని పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధి కారంలోకి వచ్చిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశా న్నారు. గత ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి తప్పు చేశామని అన్నారు. వైసిపి నాయకుల మాయమాటలు నమ్మవద్దని తెలిపారు. రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యంను ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, సర్పంచ్ నాగార్జున చారి, రెడ్డప్ప రెడ్డి, సురేంద్రరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, అమరేశ్వర్‌రాజు, హరినాథ్‌రాజు, చలపతి నాయుడు, వీరనాగిరెడ్డి, బుసయ్య నాయుడు, నాగార్జున, చాంద్‌బాషా, దుర్గ మాంజనేయులు, రమేష్, ఎంఆర్‌పిఎస్ ఆంజనే యులు, ఎంఆర్‌పిఎస్ నరసింహులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సిఎంగా చేసుకుందాం

చిన్నమండెం : ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంను చేసుకునేందుకు వైసిపి నాయకులు, కార్య కర్తలు కలిసి పనిచేయాలని మాజీ జడ్‌పి వైస్ ఛైర్మన్ దేవ నాథ్‌రెడ్డి కోరారు. ప్రతి కార్యకర్త, గ్రామ నాయకులు ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన మేలు, వారు పొందిన సహాయం ఎవ్వరూ మరచిపోరని అన్నారు. కార్య క్రమంలో వైసిపి నాయకులు బాబు రెడ్డి, సర్పంచ్ నజీర్, ఆహా మధు, ఎంపిటిసిలు ఎజాష్‌అలీఖాన్, రమేష్, కొ-ఆప్షన్‌మెంబర్ గౌష్ సాబ్, మండల జెసిఎస్ కన్వీనర్ అంజ నప్ప, వైసిపి నాయకులు శేషారెడ్డి, సారుల్లా, జహీర్, సుగ తుళ్ళ, సాధిక్, జాబిద్, సజాద్, యహియా ఖాన్, అబ్రు, బురన్ ఖాన్, జయశంకర్ రెడ్డి, సుదర్శనబాబు, ఖదీర్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వత్తలూరు రిజర్వాయర్‌ను నిర్మిస్తాం : ఎంపీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని ఎస్‌వి కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీని వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయ కులు కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పార్టీకి కష్టపడి సేవలందించిన ప్రతి ఒక్కరి కూడా పార్టీ అండదండలుగా నిలబడటానికి నిరం తరం కృషి చేస్తామని తెలిపారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో 99 శాతం అమలు చేశామని అన్నారు. మ్యానిఫెస్టో అంటే వైసిపి ప్రభుత్వం ఒక భగ వద్గీత, బైబిల్, ఖురాన్ లాగా భావిస్తుందని తెలిపారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులను గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త కూడా ప్రతి గడప గడప తిరిగి వైసిపి ప్రభుత్వం చేసిన పథకాల తీరును వివరిస్తూ 2024లో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేయబోయే సంక్షేమ పథకాలు అభివృద్ధి నవరత్నాలు తదితర వాటి గురించి క్షుణ్ణంగా గడపగడపలో తెలియజేయాలని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి మనందరం కలిసి కట్టుగా పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కూడా జగన్మోహన్ రెడ్డి పథకాలకు ఆకర్షితులై టిడిపి, జనసేన, బిజెపి నుంచి కూడా నాయకులు వైసిపి పార్టీలోకి క్యూ కడుతున్నారని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అమలు తీరు దేశంలోని ప్రథమ స్థానంలో మన రాష్ట్రం ఉందంటే దానికి మూల కారణం జగన్మోహన్‌రెడ్డి అని కంటపటంగా తెలియజేస్తున్నామని తెలిపారు. చంద్ర బాబును రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఏదోరకంగా ఓట్లను దొబ్బుకోవాలని చూస్తున్న చంద్ర బాబుకి 2019లో పట్టిన గతే మరల మళ్లీ పడుతుందని చెప్పారు. సిఎం పనిచేసిన సమయంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పింఛా ప్రాజెక్ట్ పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తరపున సిఎంగా పనిచేసి ఇప్పుడు సిగ్గు లేకుండా బిజెపి ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నందుకు సిగ్గుండాలని తెలి పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, జడ్‌పిటిసి గీతా రామనాథం, వైస్ ఎంపిపి జైశంకర్‌నాయుడు, ఎస్‌సి కార్పొరేషన్, డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, ముద్దా రామసుబ్బారెడ్డి, మండల సచి వాలయాల కన్వీనర్ హరినాథ్‌రెడ్డి, పుల్లంపేట సర్పంచ్ ఆకే పాటి శ్రీనివాసులురెడ్డి, దలవాయిపల్లి మాజీ సర్పంచ్ మల్లి కార్జునరెడ్డి, సిద్దు, కుమార్‌రెడ్డి, మూరి శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, రాము, సుదర్శన్‌రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమవుతుందని మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు పేర్కొన్నారు. ఖాజీపేటలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ గున్నంపాటి వెంకటరమణతో కలిసి ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. కడప ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గౌస్, అమీర్‌బాషా, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లెం విజయభాస్కర్

వైఎస్ షర్మిల గెలుపునకు కృషి చేస్తాం : 'మల్లెం'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కాంగ్రెస్ పార్టీ తరఫున కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల గెలుపునకు కృషి చేస్తామని జిల్లా ఇండిపెండెంట్ ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు వైసిపి పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. మణిపూర్ ఘటనను జగన్, చంద్రబాబు ఖండించకపోవడం దారుణమన్నారు. బిజెపిని గెలిస్తే క్రైస్తవ మైనారిటీలకు, ముస్లిం మైనారిటీలకు ప్రయోజనం ఉండదన్నారు. ఎపిలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో క్రైస్తవులకు అనేక పథకాలు అందించారని గుర్తు చేవారు. వాటిని కొనసాగించడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనం కోసం సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్‌నే గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల తన యాత్రలో క్రైస్తవుల కోసం మాట్లాడుతున్నారని, అదే విధంగా ఆమె ఎంపీగా గెలిస్తే క్రైస్తవుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని వివరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, జిల్లా ఇండిపెండెంట్ ఫాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు లాజర్, కిషోర్, రాజేష్, డేవిడ్, ప్రభుదాస్, ఇమ్మానుయేలు, రాజ్, జాన్, పాల్, ప్రేమ్, చంద్రపాల్, సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల టౌన్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్ర మంలో భాగంగా ఆదివారం వైఎస్‌ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో సాయంత్రం 5.40 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాట్యాచార్యులు మానస, మానస నృత్య కళా కేంద్రం, ధర్మవరం వారిచే నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు.

చుక్క నీరులేని వాగులు, వంకలు

ప్రజాశక్తి - చాపాడు

వేసవి ప్రారంభం అవడంతో వాగులు, వంకలలో నీరు పూర్తిగా అడుగంటిపోయింది. గతంలో మే నెల వరకు నీటితో దర్శనమిచ్చే వంకలు సైతం పూర్తిగా ఎండిపోయాయి. చెక్ డ్యాంలు ఉన్న ప్రాంతాల్లో కూడా నీటి జాడ కనిపించడం లేదు. గత ప్రభుత్వ హయాంలో నీరు-చెట్టు పనుల్లో భాగంగా మండల పరిధిలోని వంకలలో పూడికతీత పనులు చేపట్టారు. ఆ తర్వాత చెక్ డ్యాంలను నిర్మించారు. సిద్ధారెడ్డిపల్లె, సోమాపురం, బద్రిపల్లి, వెదురూరు, చియ్యపాడు, చాపాడు, అల్లాడుపల్లె, వెదురూరు గ్రామాల వద్ద వంకలలో పలు ప్రదేశాల్లో నీరు-చెట్టు పనుల్లో భాగంగా చెక్ డ్యాంలను నిర్మించారు. గత వేసవిలో నిర్మించిన ప్రదేశంకు ఎగువన నీరు 100 మీటర్ల వరకు మూడు అడుగుల లోతున నిలిచి ఉండేది. కేసి కాలువకు ఫిబ్రవరి, మార్చి వరకు నీరు ప్రవహించడం వలన వంకలలో నీరు పుష్కలంగా ఉండేది. అయితే ఈ ఏడాది కేసికి నీరు జనవరిలోనే నిలుపుదల చేయడంతో ప్రస్తుతం చెక్ డ్యాంలు, వంకలలో నీటి జాడ కనిపించలేదు. గతంలో సిద్ధారెడ్డిపల్లె, బద్రిపల్లె సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ డ్యాం వద్ద దోబీలు బట్టలు ఉతుకుకునేందుకు వేసవిలో అనుగుణంగా నీరు ఉండేది. అలాగే ఈ నీటిని ఆధారం చేసుకుని రైతులు వివిధ రకాల వేసవి పంటలు సాగు చేపట్టేవారు. ఈఏడాది పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ వేసవిలో నీటి మట్టం క్రమేపీ తగ్గుతూ 300 అడుగులకు పైగా లోతుకు చేరుకొని నీటి కటకటకు దారి తీస్తోంది. మండల పరిధిలోని రెండు మూడు పంచాయతీలు మినహా మిగిలిన గ్రామాల్లో నీటి కొరత ఏ మాత్రం కనపడకపోవడం మంచి పరిణామం. ఎండ తీవ్రతను బట్టి నీటి సంరక్షణలో భాగంగా నీటి వనరులను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

జడ్జిగారి కొట్టాలు వద్ద పూర్తిగా ఎండిపోయిన వంక

శ్రీశ్రీ హోలిస్టిక్ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు

త్వరలో ప్రొద్దుటూరులో బ్రాంచ్ ప్రారంభం : సిఇఒ జి.శరత్‌బాబు

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఇఒ జి.శరత్‌బాబు

శ్రీశ్రీ హోలిస్టిక్ ఆస్పత్రిలో ఆత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సిఇఒ జి.శరత్‌బాబు తెలిపారు. శనివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ 2017, ఆగస్టు ఆస్పత్రిని నగరంలోని క్రిస్టియన్ లైన్‌లో ప్రారంభించామని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిష్ణాతులైన వైద్యులచే శస్త్రచికిత్సలు విజయవంతంగా చేస్తున్నామని పేర్కొన్నారు. కడప జిల్లా వాసులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లకుండా హోలిస్టిక్ ఆస్పత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. శస్త్రచికిత్సలు 99శాతం విజయవంతం అవుతున్నాయని తెలిపారు. అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నామని చెప్పారు. అత్యాధునిక వైద్య పరికరాలు, 24 గంటలు అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆస్పత్రిలో కార్డియాలజీ (యంజియోగ్రామ్, స్టెంట్స్), ఓపెన్ హార్ట్ సర్జరీలు, న్యూరాలజి, న్యూరో సర్జరీలు (వెన్నెముక, బ్రెయిన్ ట్యూమర్), యూరాలజీ (మూత్రపిండాల రాళ్లు), ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, ల్యాపరోస్కోపిక్ సర్జరీలు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ సేవలు ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఇహెచ్‌ఎస్, అన్ని రకాల ప్రయివేట్ మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలవని చెప్పారు. తమ ఆస్పత్రిలో వైద్యులు కార్డి యాలజికి సంబంధించి డాక్టర్ శ్రావణ కుమార్, డాక్టర్ జి.మోహన్‌రావు, డాక్టర్ వంశీధర్, న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్, ఢిల్లీ ఎయిమ్స్‌లో పని చేసిన అనస్థిషియా డాక్టర్ అశోక్‌కుమార్ అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల్లో మొట్టమొదటి సారిగా 500పైగా గుండె ఆపరేషన్లు, బైపాస్ సర్జరీలు, ఓపన్‌హార్ట్ సర్జరీలు, కవాటాల మార్పిడి సర్జరీలు, (అయోర్టిక్ వాల్స్, మైట్రల్ వాల్స్), చిన్నపిల్లకు సంబంధించిన గుండె లోపల రంధ్రాల ఆపరేషన్లు, వివిధ రకాలైన కీహోల్ (చిన్నకోత) గుండె ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. ఆడ్వాన్స్‌ల్యాబ్స్, 2 క్యాత్‌లాబ్ ప్రారంభించామని పేర్కొన్నారు.

ఆరోగ్య శ్రీ ద్వారా గుండె శస్త్రచికిత్స

కొత్తపేట రామాపురం, రాయచోటి చెందిన నేను గుండె నొప్పి కారణంగా శ్రీశ్రీ హోలిస్టిక్ ఆస్పత్రిలో చేరాను. ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా గుండెకు సెంట్ వేశారు. అదనంగా ఎలాంటి డబ్బులు తీసుకోలేదు.

- పి.లోకేష్

కిడ్నిలో రాళ్లు తొలగించారు

కలసపాడుకు చెందిన నేను కిడ్నిలో రాళ్ల ఉన్న కారణంగా శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రిలో చేరాను. ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం అందించారు.

- వెంకటయ్య, కిడ్నీ పేషంట్

ప్రచారం నిర్వహిస్తున్న మాధవి

కడప మార్పునకు టిడిపిని గెలిపించండి

ప్రజాశక్తి - కడప అర్బన్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని 25వ డివిజన్ కొట్టాలు దళితవాడలో టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ప్రచారంలో టిడిపి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప మార్పు కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. అందరికీ అందుబాటులో వైద్యం ఉండేలా కృషి చేస్తామన్నారు. ప్రయివేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు దీటుగా రిమ్స్‌ను అభివృద్ధి చేస్తామని మాధవి పేర్కొన్నారు. అవసరమైన అన్నిచోట్ల ప్రాథమిక వైద్యశాలలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, బండి బాబు, తౌసిఫ్, షబ్బీర్, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి

పులివెందుల టౌన్ : పులివెందులలో తెలుగుదేశం పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని మారెడ్డి సాహితిరెడ్డి, మారెడ్డి చందనరెడ్డి కోరారు. పట్టణంలోని సియోనపురంలో శనివారం ఉదయం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి రవీంద్రనాథ్ రెడ్డిని, పార్లమెంటుకు భూపేష్‌రెడ్డిని పంపాలని ఓటర్లను కోరారు. పార్టీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరించారు. పులివెందుల ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బీటెక్ రవికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు షేక్ మహబూబ్ బాషా, తూగుట్ల సిద్ధారెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, కొమెరా నాగరాజు, ఖాసీంవల్లి, ప్రసాద్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, రహంతుల్లా, గంగాధర్ రెడ్డి, వెంగముని, అజమతుల్లా, బాలుడు, మచ్చశ్రీను, బాబాఫక్రుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలు, భయానికిలోను కావద్దని ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ సూచించారు. ఆ మేరకు శనివారం ఆయన మైదుకూరు నియోజకవర్గ పరిధిలో సమస్యాత్మకంగా గుర్తించిన మండలంలోని దుంపలగట్టు గ్రామాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపులు ఎవరైనా చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి ఎన్నికల్లో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో మైదుకూరు డిఎస్‌పి టి.వెంకటేశులు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ జి.రాజు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజప్రభాకర్, మైదుకూరు రూరల్ సిఐ శ్రీనాథ్‌రెడ్డి, ఖాజీపేట సిఐ రామాంజి పాల్గొన్నారు.

వేంపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న రఘునాథ్‌రెడ్డి

టిడిపి అధికారంలోకొస్తే నిరుద్యోగ భృతి

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యని ర్వహణ కార్యదర్శి అజ్జుగట్టు రవితేజరెడ్డి తెలి పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంపల్లెలోని బోడ్డు చావిడి, బిడ్డాల మిట్ట, ఇడుపులపాయ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయా లని కోరారు. టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బిటెక్ రవీంద్ర నాథ్‌రెడ్డిని, ఎంపిగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, తెలంగాణ వలి, రామగంగిరెడ్డి, జయచంద్రారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, డివి సుబ్బారెడ్డి, రెడ్డి కిషోర్, డక్కా రమేష్, జబిబుల్లా, వేమకుమార్, మడక శ్రీనివాసులు, నాగభూషణం పూల అల్లాబకష్, పోతిరెడ్డి శివ, పిపి చెంద్రాయుడు, వెంకట స్వామి, వెల్డింగ్ బాషా, పీరా సాహెబ్, ఫయాజ్, రజనీకాంత్‌రెడ్డి, పాపిరెడ్డి, ఈశ్వరయ్య, వెంకటయ్య, బిజెపి నాయకురాలు సుష్మా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో టిడిపి ప్రచారం

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని సుజాత హల్, సీఎన్ పురంలో శనివారం పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులతో కలిసి మారెడ్డి చందనరెడ్డి, మారెడ్డి సాహితీరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భుపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న వరదరాజులరెడ్డి

పెత్తందారు పాలన సాగుతోంది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో పెత్తందారు పాలనలో విధ్వంసం జరుగుతోందని ఎన్‌డిఎ కూటమి ప్రొద్దుటూరు అసెంబ్లీ అభ్యర్థి ఎన్.వరదరాజులరెడ్డి తెలిపారు. ఆ మేరకు శనివారం తన కార్యాలయంలో ఆయన జగనాసుర రక్తచరిత్ర అనే బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరద మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య, దళిత డ్రైవర్‌ను డోర్ డెలివరీ చేసిన సంఘటనలు గుర్తుచేస్తూ, హంతకులను కాపాడే ప్రయత్నం వైసిపి ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. అరాచక పాలన అంతం.. కూటమి పంతం అనే నినాదంతో ఈ బుక్‌లెట్‌ను ఆయన విడుదల చేశారు. వివేక హత్య కేసులో సిబిఐ అవినాష్‌ను పాత్రధారుడిగా కేసులో చేర్చినప్పటికీ అరెస్టు చేయకుండా ఇంకా ఎందుకు ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి విధ్వంసకర పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో కూడా వృద్ధులకు, విభిన్నప్రతిభావంతులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో బిజెపి నాయకులు కోనేటి కృష్ణ ప్రదీప్‌కుమార్ రెడ్డి, జనసేన నాయకులు మంచి శివకుమార్ పాల్గొన్నారు.

వైసిపికి ఓటు అడిగే అర్హత లేదు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కడప ఉక్కు పరిశ్రమ, గండికోట ప్రాజెక్టు ముంపు బాధితులకు పరిహారం ఇవ్వని వైసిపికి ప్రజలను ఓటు అడగడానికి అర్హతలేదని జమ్మలమడుగు అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ తమ్ముళ్లు సుధీకర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి అవినాష్‌రెడ్డి తరఫున ప్రచారం చేయడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. అవినాష్‌రెడ్డి, జగన్‌రెడ్డి, భారతి ఆధ్వర్యంలో వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. సమావేశంలో రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయుడు

తెలంగాణ ఇంటర్‌లో 'గౌతమ్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో గౌతమ్ హై స్కూల్‌లో చదివిన విద్యార్థులు తెలంగాణలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎ.లక్ష్మిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక గౌతమ్ హై స్కూల్‌లో ఆయన మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరంలో తమ పాఠశాలలో చదివిన కె.నిత్యకు 577/600 మార్కులురాగా, ఎస్సార్ జమాల్ బాషాకు 578/600 మార్కులు వచ్చాయన్నారు. వీరు హైద రాబాదులో ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతూ ఆ రాష్ట్రంలో 467 మార్కులతో ప్రభంజనం సృష్టించడం గర్వకారణమన్నారు. విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు. సరస్వతీపుత్రులైన, ప్రతిభ గల బిడ్డలను కన్నా తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాలలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పాల్గొన్నారు.

అపరిశుభ్రతకు నిలయంగా పార్కు

అపరిశుభ్రంగా ఉన్న పార్కు

నిరుపయోగంగా ఉన్న పిడిలేని చక్రం

పజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రస్తుత వత్తిడి సమాజంలో బి.పి., మధు మేహవ్యాధిగ్రస్తులు అధికమయ్యారు. ఉదయం, సాయంత్రం వేళల్లో గంటపాటు వాకింగ్, జిమ్ చేస్తే ఆహ్లాద కరమని పలువురు పార్కుకు విచ్చేస్తారు. ఇయితే ఇక్కడ కూడా వార నుకున్నంత మేర ఆహ్లాదాన్నివ్వడంలేదని పలువురు పేర్కొం టున్నారు. పార్కులకు వస్తే ఇక్కడ కూడా పారిశుధ్యం కరువై ఎక్కడ పడితే అక్కడ చెత్త దర్శనమిస్తోంది. తమతోపాటు ఎలు కలు కూడా వాకింగ్ చేస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. స్థానిక అనిబిసెంట్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం జిమ్ పాయింట్‌లో పారిశుధ్యం అటకెక్కింది. జిమ్‌లో ఉన్న పరికరాలు కూడా దెబ్బ తిన్నాయి. సమస్య దాదాపు ఆరేళ్లుగా ఉన్నా పట్టించుకునేనాథుడే కరువయ్యారు.

స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట గాంధీ పార్కును ఇటీవల హోం మంత్రి ప్రారంభించారు. కానీ ఇతర పార్కుల పరిస్థితిని పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. భుజాల నొప్పులు నయమయ్యేందుకు ఏర్పాటు చేసిన రెండు చక్రాల్లో ఒక చక్రం పిడి ఊడిపోయింది. పక్కనే ఉన్న బల్ల కూడా దెబ్బతింది. పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతోపాటు దెబ్బతిన్న పరికరాలను మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

మాజీ సర్పంచ్ రహీంను పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ దినేష్‌రెడ్డి

మోసపూరిత హామీలను నమ్మొద్దు

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి నాయకులు చెప్పే మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని సిఎం బావమర్ది డాక్టర్ ఇసి దినేష్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని టి.వెలమవారిపల్లెలో స్థానిక నాయకులతో కలిసి దినేష్‌రెడ్డి, వైసిపి నేత సతీష్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్‌వలి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసిపి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. టి.వెలమవారిపల్లెలో మాజీ సర్పంచ్ రహీంతోపాటు మరో 50 మంది టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నాయకులు రుద్ర భాస్కర్ రెడ్డి, రహీం, కత్తులూరు మల్లికార్జున పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లిలో వైసిపి ప్రచారం

బ్రహ్మంగారిమఠం : సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి కుమారుడు బాబ్జి, జడ్పీటిసి రామగోవిందరెడ్డి ప్రజలను కోరారు. సోమిరెడ్డిపల్లి, గొల్లపల్లి, మద్దిరెడ్డిపల్లి, కొండువారిపల్లిలో శనివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపికి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో ఎంపిపి వీరనారాయణ రెడ్డి, ఎంపిటిసి ఈశ్వర్‌రెడ్డి, ఎత్తపు సుబ్బారెడ్డి, సుదర్శన్, రమణారెడ్డి, ఎల్లటూరు శివారెడ్డి, మల్లికార్జున రెడ్డి, నంద, ఈశ్వర్‌రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ మెంబర్ శంకర్‌రెడ్డి, చౌదరవారిపల్లి సర్పంచ్ ఓబుల్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండవాండ్లపల్లెలో..

చక్రాయపేట : మండలంలోని మారెళ్లమడక పంచాయతీ కొండ వాండ్లపల్లెలో శనివారం వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండా రెడ్డి, ఎస్‌వి సతీష్‌కుమార్ రెడ్డి కుమారుడు రోహన్‌రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. పులివెందుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న వైయస్ జగన్మోహన్‌రెడ్డికి, కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి శివ ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజులరెడ్డి, గండి దేవస్థాన పాలక మండలి సభ్యులు రాసినేని మధు, మండల సమన్వయకర్త ఓబు ల్‌రెడ్డి, సర్పంచ్ నరసింహులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రసాదరెడ్డి గెలుపు కోసం ఆయన తనయ రాచమల్లు పల్లవి శనివారం ప్రచారం నిర్వహించారు. 26వ వార్డులో ప్రచారం చేశారు. రాచమల్లు ప్రొద్దుటూరు నియోజకర్గంలో చేసిన అభివృద్ధి తీరు.. జగనన్న అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. నాలుగైదేండ్ల క్రితం ఇదే ప్రొద్దుటూరులో వేసవి కాలంలో నీటి కోసం అలమటించామని, ఖాళీ బిందెలతో కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. కానీ నేడు రాచమల్లు ప్రసాదరెడ్డి చేసిన కృషి వల్ల ఆ సమస్య తీరిపోయిందన్నారు. నేడు నల్లా తిప్పితే నీరు వచ్చే పరిస్థితి ఉందన్నారు. పట్టణంలోని చాలా వీధులు మట్టితో నిండిపోయి గుంతల మయంగా ఉండేవని, నేడు ప్రతివార్డు సిమెంట్‌రోడ్లతో అందంగా ఉన్నాయని అన్నారు. నిర్మాణ దశలో ఉన్న కొత్త కూరగాయల మార్కెట్, ఆర్టీసి బస్టాండ్, ఇంజనీరింగ్ కళాశాల, ఆర్టీపిపికి పోయేదారిలో బ్రిడ్జి వాటి గురించి తెలిపారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

దువ్వూరు : మండలంలోని సంగటి తిమ్మాయపల్లెలో తెలుగుదేశం పార్టీకి చెందిన సుమారు 60 కుటుంబాలు ఓబుల కొండారెడ్డి గారి ఆధ్వర్యంలో వైసిపిలో చేరాయి. కార్యక్రమంలో పోలు సుబ్బిరెడ్డి, పోలు జనార్దన్‌రెడ్డి, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. మేడా చిన్న నరసింహులు, మేడా బాలబి నరసింహులు, మేడా లక్ష్మీనరసింహయ్య, బాలకొండయ్య, ఎగటిల నాగశేషులు, కలమల కుల్లాయప్ప, అచ్చుగట్ల దస్తగిరి, బాల నరసింహులు, మేడ నరసింహులు చేరారు.

చాపాడు : మండల పరిధిలోని కుచ్చుపాప గ్రామంలో ఎంపీపీ టీ లక్ష్మయ్య ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ నాగిరెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ బిజ్జి సుబ్బయ్య, బి.నారాయణ, భద్రయ్య, లక్షమయ్య, ప్రతాప, హేమంత్, అంజి, నరేంద్ర, హరి టిడిపి నుంచి వైసీపీలో చేరారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచార నిర్వహించారు. కార్యక్రమంలో జేపీసీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు శాంతరాజు, జయ రామిరెడ్డి, జయ సుబ్బారెడ్డి, గంగులయ్య, మహేశ్వర్ రెడ్డి,రామాంజనేయుల రెడ్డి, రమేష్ రెడ్డి, శివ, ఎల్లారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు అవగాహనపై బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక నగర పంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తూ తహశీల్దార సౌజన్య లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

ఎంపీ అభ్యర్థుల ప్రతి ఖర్చును లెక్కించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎంపీ అభ్యర్థుల ఖర్చులను ప్రతీది లెక్కించాలని కడప పార్లమెంటరీ ఎక్స్పెండచర్ అబ్జర్వ ర్ కెఎస్ రాజేష్ భారతి అన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఏ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పరిశీలకులు అబ్జర్వ్ చేశారు. సంబంధించిన వివరాలను ఆర్ఒ శ్రీనివాసులుతోపాటు సంబందిత అధికారి ఎ.కాంత్‌రెడ్డి జాబితాను చూపించి వివరించారు.

ప్రచారం చేస్తున్న తులసిరెడ్డి

కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నాగులకట్ట, టీచర్స్ కాలనీ, సంజామల మోటు, పెద్దపసుపుల మోటు, బుడగ జంగం కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరంగా నిర్వహించింది. పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి, ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి మరి ప్రకాశం, పార్టీ కార్యకర్తలు ప్రచారం చేశారు. కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను గెలిపించాలని కోరారు. భూతమపురం సుబ్బారావు, చింత కుంట్ల సురేంద్ర, ఎంస్‌కే ప్రసాద్, యోహాన్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాశక్తి - దువ్వూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మైదుకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ మండలంలో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మెదట ఇడమడక గ్రామంలో వైసిపికి చెందిన గుత్తి లక్ష్మీనారాయణ, ఇతర 70 కుటుంబాలు, దువ్వూరు గ్రామంలో ఈపురి సత్యం వారి అనుచరవర్గం టిడిపిలో చేరాయి. అనంతరం దువ్వూరులోని 18, 19, 20 పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాపినేని రాంబాబు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞానం ఎంతో ఉన్నతమైంది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జ్ఞానం ఎంతో ఉన్నతమైందని, తద్వారా ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చని మాతా స్వామిని శివదర్శనానంద సరస్వతి పేర్కొన్నారు. స్థానిక శ్రీరవీంద్ర ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం రాత్రి ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధించారు. ఈ సందర్భంగా శివదర్శనానంద సరస్వతి మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవితంలో ఆనందం, ప్రశాంతతతో ఉండాలని కోరుకుంటారు కానీ.. ఇవి రెండూ అశాశ్వితంగానే ఉంటున్నాయన్నారు. అప్పుడప్పుడూ జీవితంలో వచ్చిపోతుంటాయన్నారు. ఇవి శాశ్వితం కావాలి. ఇందుకోసం లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. నిరంతరం కృషి చేయాలన్నారు. జ్ఞానం ద్వారా కష్టాలను అధిగమించవచ్చన్నారు. ట్రస్ట్ పేరుతో ఆశ్రమాన్ని నిర్మించాలనే ఆలోచన ఉందన్నారు. ఇందుకు ట్రస్టీలుగా శ్రీరవీంద్ర ఉన్నత పాఠశాల కరెస్పాండెంట్ పల్లేటి ప్రభాకర్‌రెడ్డితోపాటు మరో ఇద్దరిని నియమించామన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పల్లేటి ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, పట్టణానికి చెందిన ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివదర్శనానంద సరస్వతి

మాతృ మరణాలను అరికట్టాలి : డిఎంహెచ్ఒ

మాట్లాడుతున్న నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్ : మాతృ మరణాలు అరికట్టాలని డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. శనివారం తన ఛాంబర్ జిల్లా మాతృ మరణాల కమిటీ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని ఎర్రముక్కపల్లికి చెందిన అనూరాధ అనే బాలింత ప్రసవం తర్వాత మరణించడానికి గల కారణాలను ఆరాతీశారు. సంబంధిత పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది అందించిన వైద్యం, ప్రసవం జరిగిన ప్రయివేట్ నర్సింగ్ హోమ్, రిమ్స్ అందించిన సేవలపై నివేదికలు, సమాచారం సేకరించారు. ప్రసవం తర్వాత అధిక రక్తస్రావం కావడమే మరణానికి కారణమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ప్రసవం తర్వాత అధిక రక్తస్రావం అయితే సరైన చర్యలు చేపట్టాలని చెప్పారు. స్పెసిలిస్ట్ వైద్యులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన రక్తం అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. అవసరమైన కేసులను వెంటనే జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని తెలిపారు. జిల్లాలో మాతృ మరణాలు జరుగకుండా అన్ని స్థాయిలో సరైన సేవలు అందించాలని చెప్పారు. సమావేశంలో మాతృ మరణాల కమిటీ సభ్యులు డాక్టర్ ఉమా మహేశ్వరకుమార్, డాక్టర్ లక్ష్మి సుశీల, డాక్టర్ సునీల్, డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ ఆనంద్ బాబు, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, ప్రయివేట్ నర్సింగ్ హోమ్ వైద్యులు, రిమ్స్ వైద్యులు, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి అరుణ కుమారి పాల్గొన్నారు.

టిడిపి ప్రచార రథం దగ్ధం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

టిడిపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక గుర్తు తెలియని దుండగులు టిడిపి ప్రచార రథంను దగ్ధం చేశారని పలువురు టిడిపి నాయకులు మండిపడుతున్నారు. శనివారం మండలంలోని విఠలం సమీపంలో గుర్తు తెలియని దుండగులు టిడిపి ప్రచార రథంను పెట్రోల్ పోసి నిప్పంటించడంతో దగ్ధమైంది. ప్రచార రథంలోని డ్రైవర్ రాజుకు గాయాలు కాగా, చాకచక్యంగా బయటపడ్డాడు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, సంఘటనకు దారి తీసిన వైనంపై ఆరా తీసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. విషయం తెలుసుకున్న టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని, సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని డ్రైవర్ రాజును పరామర్శించి, తాము అండగా ఉంటామని ఎవరికి భయపడవద్దని భరోసా ఇచ్చారు. అనంతరం విఠలం సమీపంలో రోడ్డుపై బైఠాయించి, ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కంభం నిరంజన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శేషాద్రిరెడ్డి, గాంధీపేట రమణ, వలిగట్ల వెంకట్రమణ, బొక్కసం రామకృష్ణ, ఆనంద, పివి నారాయణ, సైదు, రాజేంద్రాచారి పాల్గొన్నారు.

మంటల్లో కాలిపోతున్న టిడిపి ప్రచార రథం

వైసిపి మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు : టిడిపి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మరని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం మేనిఫెస్టో ముందు వైసిపి మేనిఫెస్టో దిగదుడుపని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో వైసిపి విఫలమైందని తెలిపారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమకు మూడుసార్లు శంకుస్థాపన చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు. నీటి సమస్యకు వైసిపి నాయకులే కారణమని పేర్కొన్నారు. నగరంలో తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రతిపాదించిన చెక్ డ్యాం ను వైసిపి మూలన పడేసిందని తెలిపారు. రాజధానిని నాశనం చేశారని పేర్కొన్నారు. ప్రతిదీ మోసం అబద్ధం అని చెప్పారు. 90 శాతం హామీలు అమలు చేయలేదన్నారు. మద్యపానం ఆదాయ వనరుగా మారిపోయిందని పేర్కొన్నారు. రాజకీయాలను వ్యాపారం కోసం వాడుకునేందుకు సీఎం మరో మారు ప్రజల ముందుకు వస్తున్నారని చెప్పారు. కడప నియోజకవర్గ అభ్యర్థి మాధవి మాట్లాడుతూ వైసిపి నాయకులు ప్రజలను మోసం చేసేందుకు మరోసారి సిద్ధమవుతున్నారని హెచ్చరించారు. ఏదో ఒక కారణాలు చెప్పి పింఛన్లు తొలగిస్తున్నారని విమర్శించారు. సిఎం జిల్లాలో కరువు విలయ తాండవం చేస్తుందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు గోవర్ధన్‌రెడ్డి, చెన్నంశెట్టి మురళి, జి మన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

'మండిపల్లి'కి ఒక్క అవకాశం ఇవ్వండి

ప్రజా శక్తి రాయచోటి : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి ఒక్క అవకాశం ఇవ్వాలని మండిపల్లి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. శనివారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట 20,21వవార్డులో మండిపల్లి కుటుంబ సభ్యులు మండిపల్లి రాహుల్‌రెడ్డి, శ్రీలత రెడ్డి, శ్రీవిద్యా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీకి మద్దత్తు ఇచ్చి రాముడు పాలన తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ మదన్ మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పి.లక్ష్మి,సతీష్ రెడ్డి,రమణ, విశ్వనాథ, వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న రాహుల్‌రెడ్డి, నాయకులు

ప్రచారం నిర్వహిస్తున్న చాన్‌బేగం

రూ.5 లక్షలతో పక్కా గృహం నిర్మాణం : కాంగ్రెస్

ప్రజాశక్తి- రాయచోటి

ఇల్లు లేని పేదలకు రూ . 5 లక్షలతో పక్క గృహం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని రాయచోటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్లాబకష్ సతీమణి షేక్ చాన్ బేగం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సైదియా థియేటర్‌వీధి, ఎస్ఎన్ కాలనీ పురవీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన అభివృద్ధి పథకాలే ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తుందని అన్నారు. దేశంలో ఇంతవరకు, ఏ రాష్ట్రంలోనూ ఏ పార్టీ కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. అలాంటిది మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ 9 గ్యారెంటీలు ఈ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ. 4 వేలు, వికలాంగులకు నెలకు రూ. 6 వేలు పింఛన్లు, యువ వికాసం ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందని ఆమె ఓటర్లకు వివరించారు. రాబోవు ఎన్నికల్లో హస్తం గుర్తు మీద ఓటు వేసి కాంగ్రెసను అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డిసిసిచీఫ్ సెక్రటరీ అమీర్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్, సేవల అధ్యక్షులు అమీర్ బాష, ఎస్సి సెల్ అధ్యక్షులు మంజునాథ్, మండల అధ్యక్షులు నూరుల్లా, పట్టణ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ, జిల్లా సెక్రెటరీ బషీర్, అహ్మద్, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైసిపి నేతలు : టిడిపి

ప్రజాశక్తి-పీలేరు

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేమని తెలిసి వైసిపి దౌర్జన్యాలకు పాల్పడుతోందని పీలేరు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి దౌర్జన్యాలకు దిగి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది వరకే మదనపల్లి సమీపంలోని అంగళ్లు, పుంగనూరులో జరిగిన అల్లర్లలో పీలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు 127 మందిని కేసుల్లో ఇరికించి వారి కుటుంబాల్లో అలజడి సృష్టించి, వారిని భయభ్రాంతులకు లోనుచేయాలని చూశారన్నారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులైన నాయకులు, కార్యకర్తలు ఆదరక, బెదరక ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం చూసి తట్టుకోలేక మరోశారి టిడిపి శ్రేణులను భయభ్రాంతులకు లోనుచేయాలని భావించారన్నారు. సమాజంలో అలజడులు సృష్టిస్తూ ఇసుక, మట్టి ఎర్రచందనం, గ్రానైట్ సంపదలను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఓటర్లను కొనాలని చూశారని తెలిపారు. ప్రజల నాడి తెలుగుదేశం వైపు ఉండడంతో ఏ విధంగానైనా గలాటలు సృష్టించాలని, ఓటర్లు ఓటు వేయడానికి రాకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాజంపేట పార్లమెంట్, పీలేరు శాసనసభ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో నల్లారి కుటుంబాన్ని గెలిపించి, వైసిపి నాయకులు, అల్లరి మూకలకు సమాధానం చెప్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి, మాజీ జడ్పిటిసి మల్లెల రెడ్డి బాష, రాష్ట్ర ఈడిగ, బిసి సాధికారిక కార్యదర్శి పురం రామ్మూర్తి, మాజీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి సురేంద్ర, మైనార్టీ నాయకులు షౌకత్ అలీ, చాంద్ బాష, వెంకటరమణారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, మహమ్మద్ పీర్, స్పోర్ట్స్ మల్లి పాల్గొన్నారు.

మహారాజరాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, కడప

O.S.No. 201/2024

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 7రోడ్స్ బ్రాంచ్, కడప టౌన్, రెప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ చదలవాడ శ్యామ్‌కుమార్, తండ్రి సి.రమణారావు, ఇండియన్, హిందూ, వయస్సు 52 సంవత్సరములు, కడప టౌన్, వై.యస్.ఆర్. జిల్లా. **...వాది**

Vs

1. M/S క్రిష్ణ ట్రేడర్స్, రెప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రోప్రైటర్ యం. రామక్రిష్ణ, తండ్రి యం.వెంకటరమణ, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.44/374, భగత్‌సింగ్ నగర్, ఊటుకూరు, కడప సిటీ.
2. యం.రామక్రిష్ణ, తండ్రి యం.వెంకటరమణ, ఇండియన్, హిందూ, వయస్సు 38 సంవత్సరములు, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.44/374, భగత్‌సింగ్ నగర్, ఊటుకూరు, కడప సిటీ. **...ప్రతివాది**

ప్రతివాదులు నెం.1 మరియు 2 కు సమన్లు

వాది అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 7రోడ్స్ బ్రాంచ్, కడప టౌన్ వారు పై రాజశ్రీ వారి కోర్టులో మీరు ప్రతివాదులుగా లోన్ బాకీ వసూలు నిమిత్తమై దాఖలు చేసిన దావా ఓ.యస్.నెం.201/2024 నందు మీ హాజరు నిమిత్తమై 07.05.2024వ తేదీన వాయిదా కలదు. కనుక మీరు స్వయంగా కాని, వకీలు ద్వారా కాని పై రాజశ్రీ గారి కోర్టులో 07.05.2024వ తేదీన ఉదయం గ॥10.30ని॥కు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియజేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

టి.వి.యస్.యస్. మూర్తి
అడ్వకేట్ మరియు నోటరి, కడప-3.

మహారాజరాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, కడప

I.A.No. 91/2021 In
O.S.No. 599/2020

మద్దిరాల సిద్ధయ్య, తండ్రి యం.వెంకటరాములు, ఇండియన్, హిందూ, వయస్సు 42 సంవత్సరములు, వ్యాపారం, డోర్‌నెం.11/206-6, కాగితాలపెంట, కడప టౌన్, వై.యస్.ఆర్.జిల్లా. **...పిటీషనర్**

Vs

1. యస్.షేక్‌షావల్లి తండ్రి సయ్యద్ ఇస్మాయిల్, ఇండియన్, ఇస్లాం, వయస్సు 60 సంవత్సరములు ఆఫీస్‌సబార్డినేట్, ఆఫీస్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆర్&బి), కడప డివిజన్, వై.యస్.ఆర్.జిల్లా. ప్రస్తుతం నివాసము, డోర్‌నెం.8/95-3, ప్రకాశ్‌నగర్, కడప టౌన్, హావింగ్ డైడ్ రెప్రజెంటెడ్ బై లీగల్ హెర్స్.
2. శ్రీమతి యస్.షమీమ్,భర్త యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 58 సంవత్సరములు, గృహిణి.
3. యస్.బురాదీన్, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 31 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి.
4. యస్.గౌస్ మొహిద్దీన్, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 29 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి,
5. యస్.బాను, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 27 సం॥లు, గృహిణి,
6. యస్.రఖీబీ,తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 24 సం॥లు, గృహిణి,
7. యస్.మౌలాలి, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 23 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి,
8. యస్.మునీఫ్, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 31 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి.

రెస్పాండెంట్స్ నెం.2 నుండి 7 రిసైడింగ్ అట్ డోర్‌నెం. 8/95-3, ప్రకాశ్‌నగర్, కడప టౌన్, కడప జిల్లా.
...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

రెస్పాండెంట్స్ నెం.2 నుండి 8కు నోటీసులు

పిటీషనర్ అయిన మద్దిరాల సిద్ధయ్య గారు పై రాజశ్రీ వారి కోర్టులో మీరు ప్రతివాదులుగా లోన్ బాకీ వసూలు నిమిత్తమై దాఖలు చేసిన దావాలో ఐ.ఏ.నెం.91/2021 ఇన్ ఓ.యస్.నెం.599/2020 నందు మీ హాజరు నిమిత్తమై 01.05.2024 వాయిదా కలదు. కనుక మీరు స్వయంగా కాని, వకీలు ద్వారా కాని పైరాజశ్రీ గారి కోర్టులో 01.05.2024వ తేదీన ఉదయం గ॥10.30 ని॥కు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియజేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

టి.వి.యస్.యస్.మూర్తి,
అడ్వకేట్ మరియు నోటరి,
కడప-3.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : LAKKIREDDYPALLI

O.S.No. 131/2023

Pasala Narayana Reddy, S/o Venkata Reddy, Diguva Thuvvapalli, H/o Korlakunta Village & Post, Galiveedu Mandal, Y.S.R.Kadapa District, Now Annamayya District. **...Plaintiff**

Vs

Sakalya Nagabhushanam Sharma, S/o Jayarama Sharma, aged about 54 years, Hindu, Business & cultivation, Karanamvari Palli, H/o Thalamudipi Village, Galiveedu Mandal, Y.S.R.Kadapa District, Now Annamayya District. Cell No.7993756912. **...Defendants**

SUMMONS & NOTICES TO DEFENDANT

please take notice that the above suit filed against you for recovery of money under suit pro-note. The said suit and attachment petition I.A.No.973/2023 is posted for your appearance on 04.07.2024 at 10.30 A.M. On that day you should appear before the Hon'ble court and file your objections if any, if you did not appear on that day, the above suit & attachment petition will decide in your absence as set exparte.

V.BALAJI REDDY, B.A., B.L.
Advocate for Plaintiff,
LAKKIREDDYPALLI.

కమిషనర్‌కు ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న అర్చకులు

'గండి' అంజన్న సేవలో దేవాదాయ శాఖ కమిషనర్

ప్రజాశక్తి-చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి వీరాంజనేయ స్వామిని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ, అడిషనల్ కమిషనర్ రామచంద్ర మోహన్, జాయింట్ కమిషనర్ చంద్రశేఖర ఆజాద్ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న అధికారులకు ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి, ఆలయ చరిత్రను వివరించి, వేద ఆశీర్వ చనం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవల పాటి ముకుందారెడ్డి తెలిపారు. అనంతరం కమిషనర్ పునఃనిర్మాణంలోవున్న ఆలయాన్ని సందర్శించి, పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఆయనను శాలవాలతో పూలమాల వేసి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో డిసి గురు ప్రసాద్, ఇఇ గంగయ్య, స్థపతి ప్రరమేశ్వరప్ప పాల్గొన్నారు.

'మిట్స్'లో రెండో రోజూ జాతీయ స్థాయి టెక్నోఫెస్ట్

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అశ్వ 2కె24 జాతీయ స్థాయీ టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ రెండవ రోజూ గణంగా నిర్వహించారు. ప్రముఖ గాయకులు అర్జున్ విజయ్, సిందూజా శ్రీనివాసన్, ఎం.పర్ణిక వారి పాటలతో విద్యార్థులను, కలశాల సిబ్బందిని అలరించారు. పోటెల్ సినిమా హీరో యువ చంద్రకృష్ణ, సీతారామ్ సిత్రాలు సినిమా హీరో లక్ష్మణ మూర్తి, వారి టీంలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో మాటామంతి నిర్వహించారు. అశ్వ 2కె24 కార్యక్రమంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ కళాశాలలో ప్రతి ఏటా అశ్వ 2కె24 కార్యక్రమాన్ని విద్యార్థులకు ఒక పండుగల చేసుకుంటూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాలను బయటకు తీసుకురావడానికి ఈ అశ్వ 2కె24 ఒక మంచి వేదికన్నారు. విద్యార్థులలోని టెక్నికల్, కల్చరల్, స్పోర్ట్స్ గల నైపుణ్యాలను ఇందులో ప్రదర్శిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, నాదెళ్ల ద్వారకనాథ్ ప్రెసిడెంట్ ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ, కళాశాల కన్వీనర్ డాక్టర్ కమల్ బాషా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక, డ్యాన్స్, ఇతర కార్యక్రమాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

భాస్వితను సన్మానించిన 'ఆకేపాటి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించిన రాజంపేట అన్నపూర్ణ హోటల్ యజమాని సానిశెట్టి మురళి కుమార్తె భాస్వితను శనివారం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. చదువుల తల్లి భాస్విత భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

భాస్వితను అభినందిస్తున్న అమర్నాథ్‌రెడ్డి

ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

రాజంపేట : పరీక్ష కేంద్రానికి వెళుతున్న అభ్యర్థులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నిర్వహించిన ఎపి పాలిసెట్ ప్రవేశ పరీక్ష స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి.నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షకు 248 మంది అభ్యర్థులకుగాను 231 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 17 మంది గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారన్నారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఉన్న వసతులను పరిగణలోనికి తీసుకొని తమ కళాశాలను పరీక్షా కేంద్రంగా ఎన్నుకున్నందుకు తమకెంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించి విజయవంతం చేసిన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ ఎం.మారుతీ ప్రసాద్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ టి.ఎన్ రంగనాథ్‌లను వారు అభినందించారు.

1024 మంది విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నమూనా పాలిసెట్‌ను కళాశాలలో నిర్వహించారు. ఈ పరీక్షకు 1024 మంది విద్యార్థులు పాల్గొని నమూనా పరీక్షను రాసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ పరీక్షను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించినట్లు, విద్యార్థులు కంప్యూటర్ ద్వారా పరీక్షను రాసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా పాలిసెట్‌ను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్షపై అవగాహన కొరకు కళాశాలలో ఈ పరీక్షను నిర్వహించినట్లు చెప్పారు. ఆదివారం అనగా ఏప్రిల్ 28వ తేదీన కూడా ఈ పరీక్షను ఆన్‌లైన్ ద్వారా కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని, ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కలశాలకు రావచ్చని పేర్కొన్నారు. 3 గంటల సేపు ఈ పరీక్ష ఉంటుందని, విద్యార్థులకు అనుభవం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లన్నారు. ఈ సదవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మదనపల్లె : పాలిసెట్ రాస్తున్న విద్యార్థులు

విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

స్ట్రాంగ్ రూమ్ కళాశాలను పరిశీలించిన కవిత

ప్రజాశక్తి-పీలేరు : ప్రతి ఒక్కరూ ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎన్నికల పరిశీలకులు కవిత ఎస్.మణికర్ అన్నారు. శనివారం స్థానిక సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బంది తమ విధుల్లో చురుగ్గా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దారు మహబూబ్ బాష, డిటి సుబ్రమణ్యం, ఆర్ఐ చాణక్య, ఎఎస్ఒ రామ్మోహన్ పాల్గొన్నారు.

రోజూ మద్యం నిల్వలు తనిఖీ చేయాలి

- జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నోడల్ అధికారి చంద్ర నాయక్

ప్రజాశక్తి- రాయచోటి

ప్రభుత్వ మద్యం దుకాణాలలో పని చేసే సూపర్‌వైజర్లు నిల్వ ఉన్న మద్యం స్టాక్‌ను రోజూ తనిఖీ చేస్తూ ఉంటే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉంటుందని అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్రనాయక్ సంబంధిత సిబ్బందికి సూచించారు. ఆదేశాల మేరకు శనివారం గాలివీడు మండలంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచుకోవాలన్నారు. మద్యం నియంత్రణ కోసం జిల్లాలోని చెక్ పోస్టులతో పాటు ప్రభుత్వ మద్యం దుఖానాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడూ జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సంభందిత రిజిస్టర్ల ద్వారా నిల్వ ఉన్న స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు.

మద్యం దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ముందు రోజు విక్రయించిన వచ్చిన నగదు సకాలంలో సంబంధిత బ్యాంక్‌లో జమ చేస్తున్నారా లేదా అనేది కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ గాయత్రీ, జి.ఎస్.టి అధికారి హేమంత్ కుమార్‌తో పాటు టీం సభ్యులు సుధాకర్, విజయ్‌రెడ్డి, నాయక్ పాల్గొన్నారు.

వేసవిలో పాఠశాలలు మూసేయాలి : డిఇఒ

ప్రజాశక్తి - రాయచోటి : జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రయివేట్ పాఠశాలలు వేసవి కాలంలో మూసివేయాలని డిఇఒ వై.శివ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రయివేట్ సంస్థ యాజమాన్యాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవికాలం సెలవులుగా ప్రకటించామన్నారు. కొన్ని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి వారి పాఠశాలలు యథావిధిగా నడుపుతున్నట్లు ఫిర్యాదులొస్తున్నాయన్నారు. వారి పాఠశాలలోని ఉపాధ్యాయలను ప్రచారాలకు ఉపయోగించుకుంటున్నటు తెలిసిందన్నారు. ఇది చట్టరిత్యా నేరమని, జిల్లాలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాల తమ పాఠశాలను మూసివేయాలని, భోదనేతర సిబ్బందిని ప్రచారాలను ఉపయోగించుకోరాదున్నారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేణుగోపాల్‌రెడ్డితో మందరం గ్రామస్తులు

ఉరుసు ఉత్సవానికి రూ.30 వేలు విరాళం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని మందరం గ్రామంలో నిర్వహించే ఉరుసు ఉత్సవానికి ఎపిఐఐసి డైరెక్టర్ తంబెల్ల వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఆ గ్రామస్తులకు రూ.30 వేలు విరాళం అందజేశారు. మే మూడవ తేదీన జరగబోయే ఈ కార్యక్రమానికి మందరం గ్రామస్తులు శనివారం వేణుగోపాల్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ప్రతి ఏటా మందరంలో ఉరుసు కార్యక్రమాన్ని వేణుగోపాల్ రెడ్డే నిర్వహించే వారని, ఈ ఏడు కూడా గురుసు మహెూత్సవాన్ని ఆయన చేతుల మీదుగా జరిపించాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల ఆకాంక్ష మేరకు ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - కడప

కడప జిల్లాలోని అన్ని కోర్టులలో అగ్నిమాపక పరికరాల సరఫరా, ఇన్‌స్టాలేషన్ నిమిత్తం ఆసక్తి గల సరఫరా దారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అగ్నిమాపక పరికరాల సరఫరా రంగంలో అర్హతలు, అనుభవం కలిగిన వారు మే 4 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తుల సీల్డు కొటేషన్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో నేరుగా సమర్పించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ : 08562-254963 (లేదా) ఇ.మెయిల్ : djcud@nic.in ద్వారా గానీ (లేదా) వెబ్ సైట్ : https//kadapa.dcourts.gov.in ద్వారా గానీ సంప్రదించవచ్చున్నారు. టెండరు నిర్వహణ ప్రక్రియ నిబంధనలు, షరతులకు లోబడి ఉంటుందని తెలిపారు.

బిసి వసతి గృహాలను పరిరక్షించండి

ప్రజాశక్తి - బద్వేలు

పట్టణంలోని బిసి బాలుర వసతి గృహాన్ని పూలే ఆశయ సాధన సమితి చైర్మన్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి ఆధ్వర్యంలో సందర్శించి వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లోని ఐదు రూములు స్లాబులు పెచ్చులూడి పడిపోయి ప్రమాద పరిస్థితిలో ఉండటం, బాత్‌రూములు లెట్రిన్లు పనిచేయని పరిస్థితిలో ఉండటం గమనించి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే హాస్టల్లో ఇదివరకు 300 మంది విద్యార్థులు ఉండేవారు, ప్రస్తుతం 60 మంది మాత్రమే ఉండటం బిసి హాస్టల్ దుస్థితి తెలియజేస్తుందని తెలిపారు. అధికారులు వసతి సౌకర్యాల పట్ల పర్యవేక్షణ లోపం సిబ్బంది కొరత కొట్టొచ్చినట్లు కనపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. రామసుబ్బయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.రమణ యాదవ్, బద్వేలు పట్టణ ఆవాస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎ సత్తార్, బద్వేలు పట్టణ జాతీయ బిసిసంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్. ఎన్ సుబ్బరాయుడు, హాజరయ్యారు.